

TG/TEL/25/A3731

# నిజం
## దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-270 | పేజీలు:-4 | సోమవారం 14-09-2026
Hydrabab | Editer name : varudu sujatha | volume:01, | issue:270 | pages:04 | Monday - 14-09-2026

## సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?



- ★సమ్మక్క సాగర్ నీళ్లను ఏపీకి ధారాదత్తం చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధపడిందన్న హరీశ్
- ★దీనిపై రేవంత్ నోరు విప్పాలని డిమాండ్
- ★తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపాటు

కర్ణాటకలో జరిగిన ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ అనంతరం సమ్మక్క-సారక్క (సమ్మక్క సాగర్)- మిగతా 2 లో

## తెలంగాణ ధనిక రాష్ట్రం
# అది రోశయ్య చలవే

- తెలంగాణ మిగులు బడ్జెట్‌కు రోశయ్య ముందుచూపే కారణమన్న రేవంత్ రెడ్డి
- రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని వెల్లడి
- తన ఎదుగుదలకు రోశయ్య సలహా ఇచ్చారని గుర్తుచేసుకున్న సీఎం
- హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహ ఏర్పాటును సమర్థించిన రేవంత్
- ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ప్రభుత్వ సాయం



2లో

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.16,000 కోట్ల మిగులు బడ్జెట్‌తో ఆవిర్భవించిందంటే, ఆ ఘనత పూర్తిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రోశయ్య ముందుచూపు వల్లే 2014 జూన్ 2న తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడిందని స్పష్టం చేశారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చెన్నారెడ్డి, విజయభాస్కర రెడ్డి, వై.ఎస్. రాజశేఖర రెడ్డి వంటి ముఖ్యమంత్రులు రాష్ట్ర ఖజానా బాధ్యతలను ఆర్యవైశ్యులకే అప్పగించారని తెలిపారు. రోశయ్య అత్యధిక కాలం ఆర్థిక మంత్రిగా పనిచేసి, 16 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనతను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రోశయ్యతో తనకున్న అనుబంధాన్ని రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. తాను శాసనమండలిలో దూకుడుగా మాట్లాడినప్పుడు, రోశయ్య తనను పక్కకు పిలిచి కోపాన్ని తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటావని సలహా ఇచ్చారని వెల్లడించారు. రోశయ్య ఎప్పుడూ కఠినంగా విమర్శించలేదని, తన చతురత, వాగ్ధాటితోనే పదునైన వ్యాఖ్యలు చేసేవారని అన్నారు. హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహం ఏర్పాటును కొందరు విమర్శించారని, కానీ నాలుగు దశాబ్దాల క్రితమే హైదరాబాద్‌కు వచ్చి, కష్టసుఖాల్లో ఇక్కడే ఉంటానని చెప్పిన ఆయన మాటకు గౌరవమిచ్చి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్యవైశ్యులు సౌమ్యులని,

## హార్ముజ్‌ను వెంటనే తెరవకుంటే ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు

- ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్
- అమెరికాతో చర్చలు జరగడం లేదంటూ ఇరాన్ ఖండన
- ఒమన్‌తో మాత్రమే సంప్రదింపులు కొనసాగుతున్నాయని స్పష్టీకరణ
- ట్రూత్ సోషల్‌లో ఇరాన్‌పై ట్రంప్ విమర్శలు
- హార్ముజ్ జలసంధి భవిష్యత్తుపై కొనసాగుతున్న అనిశ్చితి



హార్ముజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఈ అంశంపై ఇరాన్‌తో చర్చలు సాగుతున్నాయని తెలిపారు. అయితే ఇరాన్ మాత్రం అమెరికాతో ఎలాంటి చర్చలు జరగడం లేదని స్పష్టం- మిగతా 2 లో

## రెండేళ్ల తర్వాత తొలిసారి మీడియా ముందుకు షేక్ హసీనా!

- నేడు తొలిసారి మీడియా ముందుకు రానున్న షేక్ హసీనా
- భారత్‌లో ఆశ్రయం పొంది నేటికి సరిగ్గా రెండేళ్లు
- ఢిల్లీ నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రసంగం
- ఈ సమావేశంతో తమకు సంబంధం లేదన్న భారత ప్రభుత్వం
- బంగ్లాదేశ్ ఆరా తీయడంతో స్పష్టతనిచ్చిన విదేశాంగ శాఖ



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సుదీర్ఘ విరామం తర్వాత తొలిసారిగా మీడియా ముందుకు రానున్నారు. స్వదేశంలో అధికారం కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమె, బుధవారం ఢిల్లీ నుంచి వర్చువల్- మిగతా 2 లో

# మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పండి

- ప్రధాని వీడియో తొలగింపుపై జుకర్‌బర్గ్‌కు 3 రోజుల గడువు
- క్షమాపణ చెప్పి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కమిటీ సూచన
- లేకపోతే సేఫ్ హార్బర్ రక్షణపై చర్యలుంటాయని హెచ్చరిక
- సాంకేతిక లోపమే కారణమని మెటా వివరణ
- మెటా వివరణపై ఐటీ శాఖ అసంతృప్తి.
- చిన్నారుల అసభ్యకర కంటెంట్‌పై సోషల్ మీడియా సంస్థలకు మరో హెచ్చరిక



2లో

భారత ప్రధాని నరేంద్ర మోదీ వీడియోను ఫేస్‌బుక్‌లో కొద్దిసేపు తొలగించిన ఘటనపై మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్‌కు కేంద్ర ప్రభుత్వం మూడు రోజుల గడువు విధించినట్లు సమాచారం.

## పాక్ వేడుకున్నా వెంటనే ఒప్పుకోలేదు



- ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు
- ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థానే కాల్పుల విరమణ కోరినట్లు సీడీఎస్ వెల్లడి
- వారి విన్నపాన్ని వెంటనే అంగీకరించలేదన్న జనరల్ అనిల్ చౌహాన్
- భారత్ ప్రణాళికలో ఉన్న దాడులన్నీ పూర్తైన తర్వాతే స్పందించినట్లు వెల్లడి
- పాక్ సైనిక స్థావరాలు భారత పరిధిలో ఉన్నాయని తెలియజేయడమే లక్ష్యమని వివరణ

ఆపరేషన్ సిందూర్ సమయంలో కాల్పుల విరమణ కోసం పాకిస్థాన్ కోరినా, వెంటనే అంగీకరించలేదని- మిగతా 2 లో

## ఘనంగా ఖైరతాబాద్ గణనాథుడి ఆవిష్కరణ.. రేపే తొలి పూజ



- ఖైరతాబాద్‌లో కొలువుదీరిన 69 అడుగుల మహాగణపతి
- పంచముఖ సంకటహర రూపంలో దర్శనమిస్తున్న గణనాథుడు
- మట్టితో పర్యావరణ హితంగా విగ్రహం నిర్మాణం
- సోమవారం గవర్నర్ చేతుల మీదుగా తొలి పూజ
- ఆదివారం నుంచే దర్శనానికి పోటెత్తిన భక్తజనం

భాగ్యనగరంలో వినాయక చవితి ఉత్సవాల- మిగతా 2 లో

# విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్ సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం
- ప్రభుత్వ వాటాగా రూ.4 లక్షల కోట్లు, ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు
- మూలపేట పోర్టు నుంచి రాజమండ్రి అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు అభివృద్ధి
- ఏఐ డేటా సెంటర్లు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి



2లో

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అత్యంత కీలకమైన విశాఖ ఎకనామిక్ రీజియన్ (ఎజు=) అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ బృహత్ ప్రాజెక్టు ద్వారా



TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
సోమవారం 14-09-2026

# రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

మొదటిపేజీ తరువాయి – ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో బుధవారం పర్యటించిన ఆయన, పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విధ్వంసం సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. పొగాకు బ్యారన్లను పరిశీలించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. "మా ప్రభుత్వ హయాంలో కిలో పొగాకుకు సగటున రూ.289 ధర పలికింది. కొందరు రైతులు రూ.365 వరకు కూడా పొందారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక ధర రూ.236కు పడిపోయింది. పెట్టుబడి ఖర్చులు పెరుగుతుంటే, గిట్టుబాటు ధర తగ్గిపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు" అని జగన్ అన్నారు. ప్రభుత్వం కేవలం 21 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేసిందని, మిగిలిన పంట విషయంలో వ్యాపారులు, సిండికేట్లతో కుమ్మక్కై రైతులను దగా చేస్తోందని విమర్శించారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని జగన్ వెల్లడించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ప్రభుత్వ ప్రతినిధులు ఎవరూ వెళ్లకపోవడం దారుణమన్నారు. తమ హయాంలో అమలు చేసిన సున్నా వడ్డీ రుణాల పథకాన్ని, రైతు భరోసా కింద అదనంగా ఇచ్చే సహాయాన్ని రద్దు చేశారని, ఉచిత పంటల బీమాను కూడా ఎత్తివేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

# విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్ సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

మొదటిపేజీ తరువాయి – సుమారు రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ సమీక్షా సమావేశంలో వీఈఆర్ ప్రాజెక్టు ఆర్థిక స్వరూపాన్ని, కార్యాచరణను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం పెట్టుబడులలో భాగంగా ప్రభుత్వం రూ.3.50 లక్షల కోట్ల నుంచి రూ.4 లక్షల కోట్ల వరకు సమకూర్చాలని, మిగిలిన రూ.5.30 లక్షల కోట్లను ప్రైవేట్ రంగం నుంచి రాబట్టేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని లక్ష్యంగా నిర్దేశించారు. 'బేసిటీ' ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా చేసుకుని విశాఖ రీజియన్ అభివృద్ధిని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. వీఈఆర్ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని సూక్ష్మ స్థాయి ప్రణాళికతో సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ప్రణాళిక మూలపేట పోర్టు నుంచి రాజమండ్రిలోని అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు విస్తరించి ఉండాలని ఆయన సూచించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీ వంటి కీలక రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వివిధ ప్రాజెక్టులను పరస్పరం అనుసంధానించడం ద్వారానే విశాఖ ఎకనామిక్ రీజియన్ వేగంగా ప్రగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నిధుల కన్వర్జెన్స్ పద్ధతిని అనుసరించాలని, అవసరమైన చోట వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (ఎ+ఫీ) స్కీంను కూడా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.c

# సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?

మొదటిపేజీ తరువాయి – ప్రాజెక్టుకు చెందిన తెలంగాణ వాటా నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు దారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధపడిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... తెలంగాణ ప్రజలకు సంబంధించిన అత్యంత కీలకమైన నీటి హక్కులపై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంల సమావేశం, తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవం తర్వాత సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మన రాష్ట్రానికి చెందిన 47 టీఎంసీల వాటాను ఏపీ కోసం వదులుకోవడానికి సిద్ధపడ్డారనే వార్తలు నెట్టింట వ్యాపిస్తున్నాయని... దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నోరు విప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి నదీ యాజమాన్య బోర్డు అజెండాలో సమ్మక్క సాగర్‌కు 47 టీఎంసీలు కేటాయించే ప్రసక్తే లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసినా, ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీసం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు. తమ కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే సమ్మక్క సాగర్ 47 టీఎంసీల ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల కేంద్ర అనుమతులు తీసుకొచ్చామని హరీశ్ రావు గుర్తుచేశారు. ఆఖరికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గానికి కూడా ఫలాలను అందించే ఈ నీటి కేటాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా వదులుకుంటుందని ప్రశ్నించారు. చంద్రబాబు మళ్లీ తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కుట్రలు పన్నుతున్నారని, తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునేలా కేంద్రానికి లేఖలు రాయడమే కాకుండా బోర్డు సమావేశాల్లో పాత అనుమతులను రద్దు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని, జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబును ఈ సందర్భంగా హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో 18 శాతానికి తగ్గిన వర్షపాతం లోటు

మొదటిపేజీ తరువాయి – లభించింది. వారం క్రితం 34 శాతంగా ఉన్న వర్షపాత లోటు ప్రస్తుతం 18 శాతానికి తగ్గింది. ప్రస్తుత రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు సాధారణంగా 297.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 245 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టీజీడీపీఎస్) గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే, నగరంలోని అన్ని ప్రాంతాల్లో వర్షపాతం ఒకే రీతిలో లేదు. తిరుమలగిరిలో 45 శాతం, సైదాబాద్‌లో 35 శాతం, మారేడ్‌పల్లిలో 31 శాతం, అంబర్‌పేటలో 27 శాతం, నాంపల్లి, చార్మినార్‌లలో 26 శాతం చొప్పున అత్యధిక లోటు నమోదైంది. మరోవైపు, గోల్కొండలో సాధారణం కంటే 19 శాతం, బహదూర్‌పురాలో 5 శాతం అధిక వర్షపాతం నమోదైంది. షేక్‌పేట, అమీర్‌పేట, ముషీరాబాద్, ఆసిఫ్‌నగర్ వంటి ప్రాంతాల్లో వర్షపాతం సాధారణ స్థాయికి చేరువలో ఉంది. ఇదిలా ఉండగా, రానున్న ఏడు రోజుల పాటు తెలంగాణవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఆగస్టు 10 వరకు 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. ఈ వర్షాలతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉందని, ఈదురుగాలులు బలంగా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల ప్రభావంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అంచనా వేసింది.

# సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి – ఉన్న రేవంత్ రెడ్డి, అధికారిక పర్యటన నిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని, విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, పలు షరతులతో ఆయన విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆగస్టు 3న జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో పర్యటించవచ్చు. అయితే, ఈ పర్యటనకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. రూ.1 లక్ష వ్యక్తిగత పూచీకత్తుతో పాటు ఒకరి హామీని సమర్పించాలని ఆదేశించింది. పర్యటన ప్రణాళిక, ఆయా దేశాల్లో బస చేసే వివరాలను కోర్టుకు అందించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు కేంద్ర విదేశాంగ శాఖ నుంచి రాజకీయపరమైన అనుమతి పొందాలని, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక 2026 సెప్టెంబర్ 18 లోగా తన పాస్‌పోర్ట్‌ను తిరిగి కోర్టులో జమ చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. 2015లో నమోదైన ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి మొదటి నిందితుడిగా (ఏ1) ఉన్నారు. అప్పట్లో ఆయన టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ.50 లక్షలు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై 2015 మే 31న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో దాదాపు నెల రోజుల పాటు జైలులో ఉన్న రేవంత్ రెడ్డికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ షరతుల్లో భాగంగా ఆయన తన పాస్‌పోర్ట్‌ను కోర్టుకు అప్పగించారు. విదేశాలకు వెళ్లాల్సి వస్తే ఏసీబీ కోర్టు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి, ఇతరులపై ఏసీబీ అధికారులు అవినీతి నిరోధక చట్టం, నేరపూరిత కుట్ర (ఐపీసీ 120బీ) కింద ఛార్జిషీట్ దాఖలు చేశారు. తనపై ఉన్న ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ దశలో ఉంది.

# వైఫల్యాలకు భయపడొద్దు.. కఠిన మార్గాన్నే ఎంచుకోండి

మొదటిపేజీ తరువాయి – (ఏఐ), క్వాంటం ఇంజనీరింగ్ వంటి నూతన సాంకేతికతలు సరికొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకునేలా సిద్ధం చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌లో విద్యా విధానాన్ని సమూలంగా మారుస్తున్నామని స్పష్టం చేశారు. అమరావతిలోని అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకాగా, మంత్రి లోకేశ్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "యువత కేవలం ఉద్యోగార్థులుగా మిగిలిపోకూడదు, ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలన్నదే మా లక్ష్యం. వారు పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, పరిశోధకులు, నాయకులుగా ఎదగాలి. ఇందుకోసం విశ్వవిద్యాలయాలను, పరిశ్రమలను మరింత దగ్గర చేస్తున్నాం. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, యువత నేర్చుకోవడానికి, నూతన ఆవిష్కరణలు చేయడానికి, నాయకత్వం వహించడానికి అవకాశాలు కల్పిస్తున్నాం" అని వివరించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అత్యంత ఉత్సాహభరితమైన కాలంలో విద్యార్థులు తమ వృత్తి జీవితాన్ని ప్రారంభిస్తున్నారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో ఒక గొప్ప ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు.

### వైఫల్యాలను చూసి భయపడొద్దు

పట్టా పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "ఈరోజు మీ ప్రయాణానికి ముగింపు కాదు, ఒక కొత్త ప్రయాణానికి ఆరంభం కావాలి. వైఫల్యాన్ని చూసి ఎప్పుడూ భయపడకండి. వైఫల్యం అంటే మీరు సమర్థులు కాదని కాదు, ప్రయత్నించే ధైర్యం మీకుందని అర్థం. విజయం ఎప్పటికీ ప్రయత్నం విరమించని వారినే వరిస్తుంది. ప్రపంచంలో మార్పు తేగలమనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి" అని పిలుపునిచ్చారు. ఈ డిగ్రీ కేవలం విద్యార్థులది మాత్రమే కాదని, వారి తల్లిదండ్రుల త్యాగాలు, కుటుంబ సభ్యుల మద్దతు, గురువుల మార్గనిర్దేశం కూడా ఇందులో ఉన్నాయని గుర్తుచేశారు.

### విలువలతో కూడిన విద్య అమృత ప్రత్యేకత

అమృత యూనివర్సిటీ అందిస్తున్న విద్యను మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. "చాలా విశ్వవిద్యాలయాలు జ్ఞానాన్ని, పట్టాలను అందిస్తాయి. కానీ అమృత యూనివర్సిటీ ఆలోచించడం, నాయకత్వం వహించడం, సేవ చేయడం వంటివి నేర్పుతుంది. విద్య అంటే కేవలం కెరీర్ నిర్మించుకోవడం మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించినదని ఈ వర్సిటీ విశ్వసిస్తుంది. కరుణ, విలువలతో సమాజానికి సేవ చేయడమే విద్య అంతిమ లక్ష్యమన్న పూజ్యనీయులైన 'అమ్మ' దృక్పథం ఎంతో గొప్పది" అని కొనియాడారు. జ్ఞానం మనకు నైపుణ్యాన్ని, సాంకేతికత శక్తిని ఇస్తే, కరుణ వాటికి ఒక పరమార్థాన్ని ఇస్తుందని, అదే అమృత నేర్పే అత్యున్నత పాఠమని అన్నారు.

### నైపుణ్యంపై దృష్టి సారించండి

జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే సులువైన మార్గాన్ని కాకుండా, సవాళ్లతో కూడిన కఠినమైన మార్గాన్నే ఎంచుకోవాలని లోకేశ్ యువతకు సూచించారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "మీరు ఎక్కడ మొదలుపెట్టారన్నది ముఖ్యం కాదు, ఎక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నారన్నదే ముఖ్యం. విజయం కోసం పరుగులు తీయకుండా, అత్యుత్తమ నైపుణ్యం సాధించడంపై దృష్టి పెట్టండి. అప్పుడు విజయం మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది" అని హితవు పలికారు. నిరంతరం నేర్చుకుంటూ, కొత్త విషయాలు తెలుసుకోవాలనే కుతూహలాన్ని కలిగి ఉండాలని కోరారు.

### యువత కలలకు అండగా ఉంటాం

"భారతదేశం గర్వపడేలా ఏదైనా నిర్మించాలని కలలు కనండి. అది కంపెనీ కావచ్చు, కొత్త టెక్నాలజీ కావచ్చు, లేదా సామాజిక కార్యక్రమం కావచ్చు. మీ కలల సాకారానికి, మీ ప్రయాణానికి మద్దతు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వాస్తవ సమస్యలను పరిష్కరించడానికి, ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి మీ జ్ఞానాన్ని ఉపయోగించండి" అని లోకేశ్ ఆకాంక్షించారు. 20 ఏళ్ల తర్వాత విద్యార్థులుగా కాకుండా పారిశ్రామికవేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, ఆవిష్కర్తలుగా తిరిగి వచ్చి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమృత విశ్వ విద్యాపీఠం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయేంద్ర జీ, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ స్వామి నిజామృతానందపురి జీ, అమరావతి క్యాంపస్ రిజిస్ట్రార్ విపిన్ నాయర్, డీన్ సికె జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు భయపడేది లేదు

మొదటిపేజీ తరువాయి – రాహుల్ గాంధీ అండగా నిలిచారు. వారు "రాజ్యాంగ సంరక్షకులు" అని అభివర్ణించిన రాహుల్, తమ హక్కుల కోసం పోరాడుతున్న వారు ఎవరికీ క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన విద్యార్థులు, ముంబైలో పోలీస్ వ్యాన్‌ను అడ్డుకుని వైరల్ అయిన యువతితో కలిసి బుధవారం ఆయన తన నివాసం (10 జన్?పథ్) వెలుపల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. "ఈ యువత, వీరిలాంటి వేలాది మంది భారతీయ యువకులు చేసిన దానికి నేను గర్వపడుతున్నాను. వారు రాజ్యాంగాన్ని, భారత దేశ స్ఫూర్తిని, దేశ భవిష్యత్తును కాపాడారు. లోపభూయిష్టంగా, కుప్పకూలిపోతున్న పనికిమాలిన వ్యవస్థకు వ్యతిరేకంగా గళం విప్పడం నేరం కాదు. వారు తమ ప్రజాస్వామ్య హక్కును మాత్రమే వినియోగించుకున్నారు" అని అన్నారు.

### క్షమాపణ వివాదంపై ఆగ్రహం

జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో 15 ఏళ్ల బాలిక ప్రధాని నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఆ తర్వాత కేసు నమోదు కావడంతో ఆమె సోషల్ మీడియాలో క్షమాపణ చెప్పిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ సహా పలు పార్టీలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. బాలికను భయపెట్టి, బలవంతంగా క్షమాపణ చెప్పించారని ఆరోపించాయి. ఈ నేపథ్యంలో రాహుల్ స్పందిస్తూ.. విద్యార్థులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా తప్పుపట్టారు. "విద్యార్థులు శాంతియుతంగా, ఎటువంటి దూకుడు లేకుండా నిరసన తెలిపారు. అయినా వారిని కొట్టారు, వేధించారు, బెదిరించారు. ఇప్పుడు వారి ఇళ్ల వద్దకు గూండాలను పంపి, క్షమాపణ చెప్పాలని ఒత్తిడి చేస్తున్నారు. ఇది పూర్తిగా అర్థరహితమైన చర్య. మేము దీనిని అంగీకరించం" అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించి, విద్యా వ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మెరుగైన విద్యా వ్యవస్థ, పరీక్షా పత్రాల లీకేజీలకు ముగింపు, యువతకు సురక్షితమైన భవిష్యత్తు కావాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు.

### మా గళం వినిపిస్తూనే ఉంటాం: విద్యార్థులు

ఈ సమావేశంలో ముంబైలో పోలీస్ వ్యాన్‌ను అడ్డుకున్న విద్యార్థి కార్యకర్త రియా అహిర్ మాట్లాడుతూ.. "నేను ముంబైలో పోలీస్ వ్యాన్‌ను ఆపిన అమ్మాయినే. నా గురించి ఇప్పుడు రకరకాల కథనాలు ప్రచారం చేస్తున్నారు. నేను పోలీసుల విధులకు ఆటంకం కలిగించలేదు. 20 మంది విద్యార్థులను అక్రమంగా నిర్బంధించకుండా అడ్డుకున్నాను. దీనికోసం ఇప్పుడు నన్ను వేధిస్తున్నారు. జూలై 27న పోలీసులకు ఫిర్యాదు చేసినా, ఆగస్టు 5 వచ్చినా ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. అయితే, నేను ఎవరికోసమైతే నిలబడ్డానో, ఆ యువత ఇప్పుడు నాకు అండగా నిలబడటం సంతోషంగా ఉంది" అని తెలిపారు. మరో నిరసనకారిణి ఫరా నాజ్ మాట్లాడుతూ.. "జూలై 20న మేము జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. మమ్మల్ని అదుపులోకి తీసుకుని దేశద్రోహులుగా ముద్ర వేశారు. ఎవరు ఏమనుకున్నా, మా దేశం కోసం, మా హక్కుల కోసం మా గళం వినిపిస్తూనే ఉంటాం" అని ధీమా వ్యక్తం చేశారు.

# పాక్ వేడుకున్నా వెంటనే ఒప్పుకోలేదు

మొదటిపేజీ తరువాయి – భారత మాజీ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడించారు. భారత్ నిర్దేశించుకున్న సైనిక లక్ష్యాలు పూర్తయ్యే వరకు వేచి ఉండాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఓ మీడియా కార్యక్రమంలో మాట్లాడిన చౌహాన్.. 2025 మే 10న ఉదయం డీజీఎంఓ హాట్‌లైన్ ద్వారా పాకిస్థాన్ కాల్పుల విరమణ కోరినట్లు వెల్లడించారు. అయితే అప్పటికీ భారత ప్రణాళికలో ఉన్న దాడుల్లో సగం కూడా పూర్తి కాలేదని తెలిపారు. అందుకే వెంటనే స్పందించకుండా మధ్యాహ్నం వరకు ఆపరేషన్ కొనసాగించామని వివరించారు. మే 9 రాత్రి నుంచి మే 10 మధ్యాహ్నం వరకు పాకిస్థాన్‌లోని 11 సైనిక స్థావరాలు, వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని తెలిపారు. హ్యాంగర్లు, రాడార్ కేంద్రాలు, యుద్ధ విమానాలకు గణనీయమైన నష్టం వాటిల్లిందన్నారు. పాకిస్థాన్‌లోని ఏ సైనిక స్థావరమైనా భారత బలగాల పరిధిలోనే ఉందనే సందేశం ఇవ్వడమే లక్ష్యమని చెప్పారు. రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్, రహీమ్ యార్ ఖాన్, భోలారి వంటి కీలక స్థావరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఆ స్థావరాల్లో ఇప్పటికీ మరమ్మతులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పాకిస్థాన్ తమ దాడులు విజయవంతమయ్యాయని భావించి తొలుత ధీమా ప్రదర్శించినా, భారత ప్రతిదాడుల తీవ్రత చూసి వెనక్కి తగ్గిందని అనిల్ చౌహాన్ అన్నారు. యుద్ధం కొనసాగితే మరింత నష్టం తప్పదని పాక్ గ్రహించిందని వివరించారు. ఉదయం 9.30 గంటలకే కాల్పుల విరమణ కోరినా, వెంటనే అంగీకరించలేదని చెప్పారు. మరింత స్పష్టమైన విజయం సాధించాలనే ఉద్దేశంతో మరో రెండు దఫాల దాడులు జరిపిన తర్వాతే కాల్పుల విరమణకు అంగీకరించినట్టు వెల్లడించారు. 2025 మే 7న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. తొలి దశలో పాకిస్థాన్‌లోని జైష్-ఎ-మహ్మద్, లష్కరే తోయిబాకు చెందిన తొమ్మిది ఉగ్ర శిబిరాలపై దాడులు చేసింది. అనంతరం పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో ప్రతిదాడికి ప్రయత్నించగా, వాటిని భారత బలగాలు అడ్డుకున్నాయి. ఆ తర్వాత పాకిస్థాన్ సైనిక స్థావరాలపై భారత్ దాడులు మరింత ఉధృతం చేసింది. యుద్ధభూమిలో పరిస్థితులను వేగంగా అంచనా వేసే సామర్థ్యం భారత బలగాలకు ప్రధాన బలమని అనిల్ చౌహాన్ అన్నారు. తమ దాడుల ప్రభావంతో పాటు పాకిస్థాన్ దాడుల ఫలితాలను కూడా త్వరగా విశ్లేషించగలిగామని, అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.

# మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పండి

మొదటిపేజీ తరువాయి – ఈ వ్యవహారంపై బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కమిటీ సూచించింది. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే నేతృత్వంలోని ఈ కమిటీ, ప్రధాని వీడియో తొలగింపును ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. దేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధాని వీడియోను తొలగించడం తీవ్రమైన విషయంగా పేర్కొంది. మూడు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే ఫేస్‌బుక్‌కు ప్రస్తుతం ఉన్న 'సేఫ్ హార్బర్' రక్షణను తొలగించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉందని కమిటీ హెచ్చరించినట్టు సమాచారం. అలా జరిగితే సోషల్ మీడియా సంస్థ అధికారులపై నేరుగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే అవకాశం ఉంటుందని తెలిపింది. జులై 23న ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సెల్ఫీ వీడియోను పోస్టు చేశారు. తర్వాత అదే వీడియోను ఫేస్‌బుక్‌లో కూడా షేర్ చేశారు. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రశ్నాపత్రాల లీకేజీపై కఠిన చర్యలు తీసుకుంటామని దాంట్లో హామీ ఇచ్చారు. అయితే ఫేస్‌బుక్‌లో ఆ వీడియో కొద్దిసేపు కనిపించకుండా పోవడంతో వివాదం చెలరేగింది. విమర్శలు రావడంతో మెటా వెంటనే ఆ పోస్టును పునరుద్ధరించింది. ఇటీవల పార్లమెంటరీ కమిటీ ఎదుట హాజరైన మెటా ప్రతినిధులు, ఇది సాంకేతిక లోపం వల్ల జరిగిందని క్షమాపణ చెప్పారు. అయితే ఐటీ శాఖ ఆ వివరణను పూర్తిగా అంగీకరించలేదు. నిజంగా సాంకేతిక లోపమే అయితే అలాంటి సమస్యలు మళ్లీ రాకుండా మెటా తన వ్యవస్థలను మెరుగుపరచాలని సూచించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన అసభ్యకర కంటెంట్ ప్రకటనల రూపంలో కనిపిస్తున్న వ్యవహారంపైనా మెటాపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నోటీసు ఇచ్చింది. ఈ అంశంపై పార్లమెంటరీ కమిటీ మరోసారి హెచ్చరిక జారీ చేసింది. గూగుల్, యూట్యూబ్, ఎక్స్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ సహా అన్ని సోషల్ మీడియా వేదికలు చిన్నారులపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్‌ను కట్టడి చేసే నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కమిటీ స్పష్టం చేసింది. ఉల్లంఘనలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# హార్ముజ్‌ను వెంటనే తెరవకుంటే ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు



మొదటిపేజీ తరువాయి – చేసింది. దీంతో ఇరు దేశాల ప్రకటనలు పరస్పర విరుద్ధంగా మారాయి. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. హార్ముజ్ జలసంధి అంశంలో త్వరలోనే నిర్ణయం వస్తుందని చెప్పారు. "జలసంధిని వెంటనే తెరవాలి. ఒకటి రెండు రోజుల్లోనే పరిణామాలు స్పష్టమవుతాయి. లేకపోతే ఇరాన్ తీవ్ర మూల్యం చెల్లించాల్సి ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. అంతకుముందు వైట్ హౌస్‌లో కూడా ట్రంప్ ఇదే అంశంపై మాట్లాడారు. ఇరాన్‌కు ఇది చివరి అవకాశం అని పేర్కొన్నారు. హార్ముజ్ జలసంధిని తెరవడంపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ వెంటనే ఖండించింది. ప్రస్తుతం అమెరికాతో ఎలాంటి చర్చలు జరపడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి తెలిపారు. విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మినహా చర్చల బృందంలోని సభ్యులంతా ఇరాన్‌లోనే ఉన్నారని వెల్లడించారు. దీనిపై ట్రంప్ సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో స్పందించారు. సమావేశం కావాలని కోరుతూ, మరోవైపు చర్చలు లేవని చెప్పడం ఇరాన్ నాయకత్వం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. అయితే ఒమన్‌తో మాత్రం సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఇరాన్ వెల్లడించింది. హార్ముజ్ జలసంధిలో సముద్ర రవాణా భద్రత కోసం తాత్కాలిక ఏర్పాట్లపై చర్చలు జరుగుతున్నాయని తెలిపింది. ఈ చర్చల్లో మరే ఇతర దేశం భాగస్వామి కాదని స్పష్టం చేసింది.

# తెలంగాణ ధనిక రాష్ట్రం.. అది రోశయ్య చలవే

మొదటిపేజీ తరువాయి – ఆత్మగౌరవం, ముందుచూపు, విజ్ఞత వారి డీఎన్ఏలోనే ఉన్నాయని సీఎం ప్రశంసించారు. ఎంతోమంది పేదరికంలో ఉన్నా, ఆత్మగౌరవానికి విలువిచ్చి తమను పేదవారిగా చెప్పుకోవడానికి ఇష్టపడరని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు ఆర్యవైశ్య వర్గానికి చెందినవారేనని గుర్తుచేశారు. ఆర్యవైశ్యులకు దక్కాల్సినంత గుర్తింపు రాలేదని పేర్కొన్న సీఎం, ఈ ఆత్మగౌరవ భవనం పేద ఆర్యవైశ్యుల అవసరాలు తీర్చాలని ఆకాంక్షించారు. భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఘనంగా ఖైరతాబాద్ గణనాథుడి ఆవిష్కరణ.. రేపే తొలి పూజ

మొదటిపేజీ తరువాయి – సందడి అప్పుడే మొదలైంది. ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహాన్ని నిర్వాహకులు ఆదివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ ఏడాది 72వ ఉత్సవాల్లో భాగంగా 69 అడుగుల ఎత్తుతో 'పంచముఖ సంకటహర మహాగణపతి' రూపంలో గణనాథుడు కొలువుదీరాడు. విగ్రహాన్ని ఆవిష్కరించిన వెంటనే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకోవడం ప్రారంభించారు. ఈసారి స్వామివారు ఐదు ముఖాలు, ఐదు పడగల సర్పం, బహుళ హస్తాలతో సంకటాలను హరించే రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. గణపతికి ఒకవైపు 15 అడుగుల సోమనాథ జ్యోతిర్లింగం, మరోవైపు కాళికామాత విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పర్యావరణ హితంగా రూపుదిద్దుకున్న ఈ విగ్రహ నిర్మాణంలో సుమారు 30 టన్నుల నదీ మట్టి (రాజస్థాన్ బనాస్ నది నుంచి), 20 టన్నుల ఇసుక, 25 టన్నులకు పైగా స్టీల్‌తో పాటు గడ్డి, సేంద్రియ రంగులను ఉపయోగించారు. ప్రఖ్యాత శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ పర్యవేక్షణలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన 150 మందికి పైగా కళాకారులు మూడు నెలల పాటు శ్రమించి ఈ భారీ విగ్రహాన్ని రూపొందించారు. గత జూన్‌లో కర్రపూజతో పనులు ప్రారంభమయ్యాయి. వినాయక చవితి పర్వదినమైన సోమవారం ఉదయం 10 గంటలకు తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా మహాగణపతికి తొలి పూజ నిర్వహించనున్నారు. ఆ తర్వాత అధికారికంగా భక్తుల దర్శనాలు ప్రారంభమవుతాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా త్వరలో స్వామివారిని దర్శించుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 25 వరకు పూజలు కొనసాగనున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, హైదరాబాద్‌లోని మరో ప్రసిద్ధ గణపతి మండపమైన బాలాపూర్‌లో ఈ ఏడాది పూరీ జగన్నాథ్ ఆలయ థీమ్‌తో మండపాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

నిజం
దృష్టి తెలుగు న్యూస్
సోమవారం 14-09-2026

# వినాయక చవితి విశిష్టత

కంచుగంట మనోజ్ వంశరాజ్ సీనియర్ జర్నలిస్ట్ హైదరాబాద్ భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒక పండగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపదమాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. అధికారిక పేరు

చతుర్/వినాయక చతుర్థి/వినాయక చవితి
యితర పేర్లు
చవితి, చౌతి, గణేశోత్సవ్
జరుపుకొనేవారు
హిందువులు
రకం
హిందూ ధర్మఆచారం
ప్రారంభం
భాద్రపద శుక్ల చతుర్థి
ముగింపు
11 వ రోజు
జరుపుకొనే రోజు
భాద్రపద మాసం (ఆగస్టు -- సెప్టెంబరు)
ఉత్సవాలు

హిందూధర్మశాస్త్రాలు ప్రతిరోజూ వేద శ్లోకాలు , ప్రార్థనలు, పూజలు జరుగుతాయి. చివరి రోజు: ఊరేగింపులు, విగ్రహ నిమజ్జన కార్యక్రమం జరుగుతుంది.

**ఆవృత్తి సంవత్సరానికి ఒకసారి.**

**చరిత్ర :** 1892 లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా హిందూ సమావేశాలపై బ్రిటిష్ ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య తిలక్, బ్రిటీష్ వారిపై భారత స్వాతంత్ర్యోద్యమం మద్దతుగా ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తి రగిలించే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా అందరినీ ఒక్కటి చేసే సంకల్పంతో ఇప్పుడు నిరంతరంగా సాగుతున్న గణపతి ఉత్సవాలు, శివాజీ ఉత్సవాలు మొదటిసారిగా ప్రారంభించి సాధించాడు. శ్రీ2రి భారతీయుల పూజా మందిరాల్లో జరిగే గణేశ పూజకు సామూహికమైన, సామాజికమైన, సార్వజనీనమైన ప్రాధాన్యత అందించడంలో అతను చేసిన కృషి అనన్య సామాన్యం. పూజా విశేషాలు

**పూజా విశేషాలు :** వినాయక చవితి నాడు విఘ్నేశ్వరుడిని 21 రకాల ఆకులతో పూజిస్తారు.

మాచీ పత్రం/మాచిపత్రి -
బృహతీ పత్రం/ములక
బిల్వ పత్రం/మారేడు
దూర్వా పత్రం/గరిక
దత్తూర పత్రం/ఉమ్మెత్త
బదరీ పత్రం/రేగు
అపామార్గ పత్రం/ఉత్తరేణి
తులసీ పత్రం/తులసి
చూత పత్రం/మామిడి
కరవీర పత్రం/గన్నేరు
విష్ణుక్రాంత పత్రం/శంఖపుష్పం
దాడిమీ పత్రం/దానిమ్మ
దేవదారు పత్రం/దేవదారు
మరువక పత్రం/ధవనం, మరువం
సింధువార పత్రం/వావిలి
జాజి పత్రం/జాజిమల్లి
గండకీ పత్రం/లతాదూర్వా (కామంచి ఆకులు)
శమీ పత్రం/జమ్మి
అశ్వత్థ పత్రం/ రావి
అర్జున పత్రం/ తెల్ల మద్ది
అర్క పత్రం/జిల్లేడు. విఘ్నేశ్వరుని కథ

సూత మహాముని శౌనకాది మహా మునులకు విఘ్నేశ్వరుని కథ :

పూర్వం గజ రూపం కల రాక్షసుడొకడు పరమ శివుని కొరకు ఘోరమైన తపస్సు చేసాడు. అతని తపస్సుకు మెచ్చి భక్త సులభుడైన పరమేశ్వరుడు ప్రత్యక్షమై 'భక్తా! నీ కోరికేమి?' అని అడుగగా, ఆ రాక్షసుడు, స్వామీ! నీవు ఎల్లప్పుడూ నా ఉదరం నందే నివసించాలి' అని కోరాడు. శివుడు అతని కోరికను మన్నించి, గజాసురుని కడుపులో ప్రవేశించి నివసించసాగాడు. కొద్ది రోజులకు పార్వతీ దేవికి ఈ విషయం తెలిసి చాలా విచారించి, మహా విష్ణువును ప్రార్థించి, 'ఓ దేవదేవా! ఇంతకు ముందు కూడా మీరే నా భర్తను యుక్తితో భస్మాసురుని బారి నుంచి కాపాడారు. ఇప్పుడు కూడా మీరే ఏదైనా ఉపాయంతో, మహా శివుని కాపాడవలసింది' అని వేడుకుంది. శ్రీహరి ఆమెకు ధైర్యం చెప్పి పంపించి వేశాడు. శ్రీహరి గంగిరెద్దు మేళమే సరైన ఉపాయంగా తలచి, నందీశ్వరుని గంగిరెద్దుగా, బ్రహ్మాది దేవతలను వివిధ వాయిద్యకారులుగా మార్చి, గజాసురుని పురానికి వెళ్లి సన్నాయి వాయిస్తూ, నందిని ఆడించారు. దానికి తన్మయుడైన గజాసురుడు 'మీకేం కావాలో కోరుకోండి!' అనగా, విష్ణుమూర్తి 'ఇది మహామైన నందీశ్వరుడు. శివుని వెతుక్కుంటూ వచ్చింది. కాబట్టి నీ దగ్గర ఉన్న శివుడిని ఇచ్చెయ్యి' అని అడిగాడు. వెంటనే ఆ కోరిక కోరింది వేరెవరో కాదు, సాక్షాత్తూ శ్రీ మహావిష్ణువే అని గ్రహించాడు. తనకిక మరణం తథ్యం అని గ్రహించి, శివునితో 'నా శిరస్సును లోకమంతా ఆరాధించబడేటట్లుగా అనుగ్రహించి, నా చర్మం నీ వస్త్రంగా ధరించమని' వేడుకొన్నాడు. అభయమిచ్చిన తరువాత, విష్ణుమూర్తి నందికి సైగ చేయగా, నంది తన కొమ్ములతో గజాసురుని చీల్చి చంపాడు. బయటకు వచ్చిన శివుడు శ్రీహరిని స్తుతించాడు. అప్పుడు విష్ణుమూర్తి 'ఇలా అపాత్ర దానం చేయకూడదు. దుష్టులకిలాంటి వరాలిస్తే పాముకు పాలు పోసి పెంచినట్టవుతుంది' అని చెప్పి అంతర్థానమయ్యాడు.

**వినాయక జననం:** కైలాసంలో పార్వతీ దేవి శివుని రాక గురించి విని, చాలా సంతోషించి, తల స్నానం చేయటానికై నలుగు పెట్టుకుంటూ, ఆ నలుగుతో ఒక బాలుని రూపాన్ని తయారు చేసి, ఆ బొమ్మకు ప్రాణం పోసి ద్వారం వద్ద కాపలాగా ఉంచి, ఎవరినీ రానివ్వ వద్దని చెప్పింది. ఆ బాలుడు సాక్షాత్తూ పరమేశ్వరునే ఎదుర్కొని తల్లి ఆనతి నెర వేర్చాడు. ఆ ధిక్కారానికి కోపం వచ్చిన పరమశివుడు అతని శిరచ్ఛేదంగావించి లోపలికి వెళ్లాడు. అప్పటికే పార్వతీ దేవి స్నానం ముగించి చక్కగా అలంకరించుకుని, పతిదేవుని రాకకై ఎదురు చూస్తోంది. శివునికి ఎదురెళ్లి ప్రియ సంభాషణలు చేస్తుండగా ద్వారం దగ్గర ఉన్న బాలుని విషయం వచ్చింది. శివుడు చేసిన పని విని ఎంతో దుఃఖించగా, శివుడు కూడా చింతించి, గజాసురుని శిరస్సును అతికించి ఆ బాలుని బ్రతికించాడు. అందువల్ల 'గజాననుడు'గా పేరు పొందాడు. అతని వాహనం అనిందృుడనే ఎలుక. గజాననుడు తల్లిదండ్రులను భక్తి శ్రద్ధలతో కొలిచేవాడు. కొన్నాళ్లకు పార్వతీ పరమేశ్వరులకు కుమార స్వామి పుట్టాడు. అతని వాహనం నెమలి. అతను మహా బలశాలి.

**విఘ్నశాధిపత్యం :** ఒక రోజు దేవతలు, మునులు పరమేశ్వరుని దగ్గరకు వెళ్లి 'మాకు ఏ పనిచేసినా విఘ్నం రాకుండా కొలుచుకోవడానికి వీలుగా ఒక దేవుడిని కనికరించమని' కోరారు. ఆ పదవికి గజాననుడు, కుమార స్వామి ఇద్దరూ పోటీ పడ్డారు. ఆ సమస్య పరిష్కరించడానికి శివుడు, 'మీలో ఎవరైతే ముల్లోకాలలోని అన్ని పుణ్య నదులలో స్నానం చేసి ముందు వస్తారో, వాళ్లే ఈ పదవికి అర్హులు' అన్నాడు. దానికి అంగీకరించిన కుమార స్వామి వెంటనే తన నెమలి వాహనమెక్కి వెళ్లి పోయాడు. గజాననుడు మాత్రం చిన్న బోయిన ముఖంతో 'తండ్రీ! నా బలాబలాలు తెలిసీ మీరిలాంటి షరతు విధించటం సబబేనా? నేను మీ పాద సేవకుడిని కదా! నా మీద దయ తలచి ఏదైనా తరుణోపాయం చెప్పమని కోరాడు. అంతట శివుడు దయతో ఈ మంత్రం చెప్పాడు. "సకృన్ నారాయణే త్యుక్త్వా పుమాన్ కల్పశత త్రయం! గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక!' కుమారా! ఇది నారాయణ మంత్రం!



ఇది ఒకసారి జపిస్తే మూడు వందల కల్పాలు పుణ్య నదులలో స్నానం చేసినట్టవుతుంది. షరతు విధించిందీ తండ్రే, తరుణోపాయం చూపిందీ తండ్రే కాబట్టి, ఇంక తాను గెలవగలనో లేదో, కుమార స్వామి తిరుగుతూ ఉంటే నేను ఇక్కడే ఉండి ఎలా గెలుస్తాను? అని సందేహించకుండా, ఆ మంత్రం మీద భక్తి శ్రద్ధలతో జపించుచూ, మూడు మార్లు తల్లిదండ్రులకు ప్రదక్షిణ చేసి కైలాసంలోనే ఉండి పోయాడు. అక్కడ కుమార స్వామికి, మూడు కోట్ల యాభై నదులలో, ఏ నదికెళ్లినా అప్పటికే గజాననుడు ఆ నదిలో స్నానం చేసి తనకెదురు వస్తున్నట్లు కనిపించే వాడు. అన్ని నదులూ తిరిగి, కైలాసానికి వచ్చేసరికి అన్నగారు, తండ్రి పక్కనే ఉన్నాడు. తన అహంకారానికి చింతించి, 'తండ్రీ! అన్నగారి మహిమ తెలియక ఏదో అన్నాను. నన్ను క్షమించి అన్నకు ఆధిపత్యం ఇవ్వండీ' అన్నాడు. ఆ విధంగా భాద్రపద శుద్ధ చవితి రోజు గజాననుడు, విఘ్నేశ్వరుడైనాడు. ఆ రోజు అన్ని దేశాల లోని భక్తులందరూ విఘ్నేశ్వరునికి అనేక రకాలైన పిండి వంటలు, కుడుములు, టెంకాయలు, పాలు, తేనె, అరటి పళ్లు, పానకం, వడ పప్పు సమర్పిస్తారు. విఘ్నేశ్వరుడు, తృప్తి పడి తిన్నంత తిని, తన వాహనానికి పెట్టి, తీసుకెళ్ల గలిగినంత తీసుకుని భుక్తాయాసంతో చీకటి పడే వేళకు కైలాసం చేరుకున్నాడు. ఎప్పటిలాగా తల్లి దండ్రులకు వంగి నమస్కారం చేయబోతే తన వల్ల కాలేదు. చేతులసలు నేల కానితేనా? పొట్ట వంగితేనా? అలా విఘ్నేశ్వరుడు అవస్థ పడుతుంటే, శివుని శిరస్సుపై ఉన్న చంద్రుడు పక పకా నవ్వాడు. చంద్రుని చూపు సోకి వినాయకుని పొట్ట పగిలి కుడుములన్నీదొర్లు కుంటూ బయటకు వస్తాయి. పార్వతీ దేవి దుఃఖించుచూ, చంద్రుని ఇలా శపించింది. 'ఓరి పాపాత్ముడా! నీ చూపు తగిలి నా కొడుకు మరణించాడు. అందుకని నిన్ను చూసిన వాళు ,, పాపాత్ములై నీలాపనిందలు పొందుతారు.'

**ఋషి పత్నులు నీలాప నిందలు పొందుట :** ఆ సమయంలోనే సప్త ఋషులు యజ్ఞం చేస్తూ తమ భార్యలతో అగ్నికి ప్రదిక్షణాలు చేస్తున్నారు. అగ్ని దేవుడు ఆ ఋషి పత్నులను చూసి మోహించాడు. కాని ఋషుల శాపాలకు భయ పడ్డాడు. అతని కోరిక గ్రహించిన అగ్ని దేవుని భార్య, ఒక్క అరుంధతీ రూపం తప్ప మిగతా అందరి రూపం ధరించి అతనికి ప్రియం చేసింది. ఋషులది చూసి తమ భార్యలేనని తలచి వాళ్లను వదిలి వేసారు. దీనికి కారణం, వారు చంద్రుని చూడటమే! దేవతలు, మునులు వెళ్లి శ్రీ మహా విష్ణువుకు విన్నవించుకోగా ఆయన సర్వజ్ఞుడు కాబట్టి, అసలు విషయం తెలుసుకుని ఋషులకు వివరించి, వాళ్ల కోపం పోగొట్టాడు. కైలాసానికి వచ్చి విఘ్నేశ్వరుని పొట్టను పాముతో కుట్టించి అమరత్వాన్ని ప్రసాదించాడు. అప్పుడు దేవతలు మొదలగు వారంతా 'ఓ పార్వతీ! నీవిచ్చిన శాపం వల్ల లోకానికే ముప్పు. నీ శాపాన్ని ఉపసంహరించు' అన్నారు. పార్వతి కూడా తన కుమారుని ముద్దాడి, 'ఏ రోజైతే చంద్రుడు నా కుమారుడిని చూసి నవ్వాడో ఆ రోజు చంద్రుని చూడ రాదు' అని శాపోపశమనాన్ని కలుగ చేసింది. ఆ రోజు భాద్రపద శుద్ధ చతుర్థి. ఆ రోజు చంద్రుని చూడకుండా అందరూ జాగ్రత్తగా ఉన్నారు. ఇలా కొన్నాళ్లు జరిగింది.

**శ్యమంతకోపాఖ్యానం :** ద్వాపర యుగంలో ద్వారకలోనున్న కృష్ణుడి దగ్గరకు నారదుడు వచ్చి ఆ కబురూ, ఈ కబురూ చెప్పి, చంద్రుని మీద శాపం విషయం కూడా చెప్పాడు. "ఆ శాపం పొందిన వినాయక చవితి ఈ రోజే కాబట్టి నేను తొందరగా వెళ్లాలి" అనేసి స్వర్గానికి వెళ్లిపోయాడు. కృష్ణుడు కూడా ప్రజలందరికీ చంద్రుడ్ని చూడవద్దని చాటింపు వేసాడు. అతనికి పాలంటే ప్రీతి కదా! తనే స్వయంగా పాలుపితుకుదామని, అకాశం కేసి చూడకుండా ఆవు దగ్గర కెళ్లి పాలు పితుకుతూంటే పాలలో చంద్రబింబం కనిపించింది. 'హతవిధీ! నేనేమీ నీలాప నిందలు పడాలో కదా!' అనుకున్నాడు. కొన్నాళ్లకు సత్రాజిత్తు శ్రీకృష్ణుడి దగ్గరకి వచ్చాడు. అతని దగ్గర శ్యమంతక మణి ఉంది. అది సూర్యవరం వల్ల పొందాడు. శ్రీ కృష్ణుడది చూసి ముచ్చటపడి తనకిమ్మని అడిగాడు. 'అది రోజుకు ఎనిమిది బారువులు బంగారాన్నిస్తుంది. అలాంటిది ఏ మూర్ఖుడు కూడా వదులుకోడు ' అన్నాడు సత్రాజిత్తు. దాంతో శ్రీకృష్ణుడు ఊరుకున్నాడు. ఒకరోజు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు ఆ మణిని కంఠంలో ధరించి వేటాడడానికి అడవికి వెళ్లాడు. అక్కడ ఒక సింహం ఆ మణిని చూసి మాంసమనుకుని అతనిని చంపి మణిని తీసుకుని పోతూండగా జాంబవంతుడనే ఒక భల్లూకం సింహమును చంపి మణిని తన గుహకు తీసుకుని పోయి తన కూతురికి ఆట వస్తువుగా యిచ్చాడు. ఇదంతా తెలియని సత్రాజిత్తు 'ఇంకేముంది మణి నివ్వలేదని కోపంతో శ్రీకృష్ణుడే నా తమ్ముడ్ని చంపి మణి తీసుకున్నాడని ' చాటింపు వేసాడు. శ్రీ కృష్ణుడు 'తను భయపడినట్టుగా నీలాపనిందలు రానేవచ్చాయి. దానినెలాగైనా రూపుమాపాలి ' అని సంకల్పం చేసి సపరివారంగా అడవిలోకి వెళ్ళి వెతకడం మొదలుపెట్టాడు. అక్కడ ప్రసేనుడి శవం, సింహం అడుగుజాడలు, గుహవైపుకి భల్లూకం అడుగు జాడలు కనిపించాయి. ఆ దారి వెంట పోయి గుహలోకి వెళ్ళి ఉయ్యాలకు కట్టి ఉన్న మణిని తీసుకుని వస్తూంటే ఎవరో వింత మనిషి వచ్చాడని జాంబవతి కేకలు వేసింది. అది విన్న జాంబవంతుడు కోపంగా శ్రీహరి మీదకి యుద్ధానికి దిగాడు. వాళ్ళిద్దరి మధ్య యిరువయ్యెనిమిది రోజులు రాత్రింబగళ్ళు హోరాహోరి యుద్ధం జరిగింది. రాను రాను జాంబవంతుడు క్షీణించడం మొదలుపెట్టాడు. అప్పుడతడు తనతో యుద్ధం చేస్తుంది ఎవరో కాదు, త్రేతాయుగంలో రావణాసురుని సంహరించిన శ్రీరామ చంద్రుడే అని గ్రహించాడు. వెంటనే చేతులు జోడించి 'దేవాదిదేవా! ఆర్తజనరక్ష! నిన్ను త్రేతాయుగంలో భక్తజన పాలకులైన శ్రీరామ చంద్రునిగా గుర్తించాను. ఆ జన్మలో నీవు నా మీద అభిమానంతో కోరిక కోరుకోమంటే, నేను తెలివి తక్కువగా నీతో యుద్ధం చేయాలని కోరుకున్నాను. నీవు ముందు ముందు తీరుతుందన్నావు. అప్పటినుంచీ నీ నామస్మరణ చేస్తూ నీ కోసం ఎన్నో యుగాలుగా ఎదురు చూస్తున్నాను. నాయింటికి వచ్చి నా కోరిక నెరవేర్చావు. ధన్యుడిని స్వామీ! నాలో శక్తి క్షీణిస్తోంది. జీవితేచ్ఛ నశిస్తోంది. నా అపచారం మన్నించి నన్ను కాపాడు. నీవే తప్ప నితః పరంబెరుగను ' అని పరిపరి విధాల ప్రార్థించాడు. శ్రీకృష్ణుడు దయతో జాంబవంతుడి శరీరమంతా తన చేత్తో నిమిరి 'జంబవంతా! శ్యమంతక మణిని అపహరించానన్న నింద వచ్చింది. దాన్ని రూపుమాపడానికి వచ్చాను. నువ్వు ఆ మణినిస్తే నేను వెళ్ళివస్తాను ' అన్నాడు. జాంబవంతుడు సంతోషంగా మణిని, తన కూతురు జాంబవతినీ కూడా కానుకగా ఇచ్చాడు. తనతో వచ్చిన తన బంధుమిత్ర సైన్యంతో, శ్యమంతకమణితో, జాంబవతితో సత్రాజిత్తు దగ్గరకెళ్ళి అందరి సమక్షంలో జరిగింది వివరించాడు. సత్రాజిత్తు పశ్చాత్తాపం చెంది లేని పోని నిందలు వేసినందుకు క్షమాపణ కోరాడు. ఆ పాపపరిహారంగా తన కుమార్తె, సత్యభామని భార్యగా స్వీకరించమని అ మణిని కూడా కానుకగా ఇచ్చాడు. శ్రీకృష్ణుడు సత్యభామని స్వీకరించి, మణిని మృదువుగా తిరస్కరించాడు. ఒక శుభముహూర్తాన శ్రీకృష్ణుడు సత్యభామనీ, జాంబవతినీ పెళ్ళి చేసుకున్నాడు. దానికి వచ్చిన దేవాది దేవతలు, ఋషులు శ్రీకృష్ణునితో 'స్వామీ! మీరు సమర్థులు కనుక నీలాపనిందలు తొలగించుకున్నారు. మాబోటి అల్పుల మాటేమిటి?' అన్నారు. శ్రీహరి వారియందు దయతలిచి 'భాద్రపద శుద్ధ చవితిరోజు ప్రమాదవశాన చంద్ర దర్శనం అయినా, ఆ రోజు ప్రొద్దున గణపతిని యథావిధిగా పూజించి, శ్యమంతకమణి కథను విని పూజాక్షతలు తలమీద వేసుకుంటే ఎటువంటి అపనిందలు పొందరు గాక' అని ఆనతీయగా దేవతలు, మునులు సంతోషించారు. కాబట్టి మునులారా! అప్పటినుంచి ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి రోజు దేవతలు, మహర్షులు, మనుష్యులు, అందరూ తమ తమ శక్తి కొద్దీ గణపతిని పూజించి తమ తమ కోరికలను నెరవేర్చుకుంటూ సుఖంగా ఉన్నారు ' అని సూతముని శౌనకాది మునులతో చెప్పారు. ఇది వినాయక మహత్యం

వినాయక నిమజ్జనం భాద్రపద శుద్ధ చవితి తరువాత వినాయకుడికి నవరాత్రి పూజలు చేసిన తరువాత, మట్టి వినాయకులను ఆడంబరంగా తీసుకొని వెళ్ళి దగ్గరలో ఉన్న నదిలో కాని సముద్రంలో కాని నిమజ్జనం చేస్తారు.

**వినాయక చతుర్థి – జ్యోతిర్వేదం :** సూర్యుడు అస్తమించగానే తూర్పున కొన్ని చుక్కలు ఉదయించును. ఆ చుక్కలు రాత్రియంతయు ఆకాశాన మెరసి, సూర్యోదయమగు వేళకు పడమట అస్తమించును. అదేవేళకు మరికొన్ని చుక్కలు తూర్పున ఉదయించును. పున్నమినాడు సూర్యుడస్తమించే వేళకే చంద్రుడు తూర్పున ఉదయించును. అవేళ చంద్రోదయమప్పుడు తూర్పున ఏచుక్క ఉదయించునో ఆచుక్కను బట్టి ఆనెలకు పేరు ఏర్పడింది. ఈ విధంగా ఆయామాసములనుబట్టియు, కాలగతులనుబట్టియు చుక్కలు మన భూమిచుట్టును తిరుగుచున్నట్లు కనబడును. ఈ పరిభ్రమణ సందర్భాలలో కొన్ని చుక్కలు సుమారు రెండు వారాల కాలం సూర్యునితోనే ఉదయించి, సూర్యునితోనే అస్తమించుచూ, రాత్రులు ఏ వేళప్పుడు చూచినను మనకు కనబడవు. ఆ దినాలు ఆ నక్షత్రమునకు ""కార్తె"" దినం అందురు. సూర్యాస్తమైన తరువాత సూర్యోదయమగువరకును, రాత్రి ఏ వేళ చూచినను ఏ నక్షత్రపు కార్తెలో ఆనక్షత్రం మనకు కనబడదు. గ్రహముల విషయంలో ఈ కాలంను ""మూఢం"" అంటారు. మూఢం పోగానే ఇవి మరలా కనబడును. ఏనుగు తొండం, లంబోదరం, ఎలుక వాహనంతో కూడిన నక్షత్రస్వరూపుడగు విఘ్నరాజు ఉత్తరాకాశాన ఆనాడు సూర్యోదయ పూర్వం తూర్పున ఉదయించును. తొలినాడు విఘ్నేశ్వర చవితి. మరునాడే ఋషిపంచమి. కాబట్టి సప్త ఋషులు ప్రక్కనే మనం విఘ్నేశ్వర నక్షత్రాలను చూడగలం. సప్త ఋషులు ఏడు కొంగలు ఎగురుచున్నట్లు కనబడునని భాసుడు వర్ణించాడు. పడమటి దేశాలవారు ఇవి నాగలి వలె ఉన్నవందురు. మరి కొందరు భల్లూకం-పెద్ద ఎలుగుబంటి రూపంలో ఉన్నాయంటారు. ఈ విఘ్నేశ్వర నక్షత్రాలు (ఎలుక-ఏనుగు) కనిపిస్తున్నవని పలు శాస్త్రకారులు నిరూపించారు. అనే గ్రంథంలో 31 పుటలో చీనా నక్షత్రటలముల పట్టికలో నెం146 రు నమోదులో ఎలుక రూపం గ్రంథస్థము చేయబడింది. భూభ్రమణం మొదలగు అనేక కారణములవలన ఒకనాటి సూర్యోదయానికు ముందు ఉదయించిన నక్షత్రం మరునాడు నాలుగు నిముషాల ముందు ఉదయించును. పదునైదు దినాలలో 15 శ 4 =60 నిముషాలు, అనగా ఒక గంటకు ముందు ఉదయించును. నెలరోజులలో రెండుగంటలు ముందు ఉదయించును. 6 నెలలో 12 గంటలముందు ఉదయించును. అనగా సూర్యస్తమానం వేళకు తూర్పున ఉదయించును. కాగా, భాద్రపద శుద్ధచవితినాడు సూర్యోదయానికు ముందు తూర్పున ఉదయించిన విఘ్నేశ్వర నక్షత్రం చైత్రశుద్ధ చవితినాడు సూర్యాస్తమైన తరువాత తూర్పున కనబడును. కాబట్టి ఆనాడు వేదాలలో గణేశపూజ చేయమని చెప్పబడింది. మాఘశుద్ధ చతుర్థి లెక్క ప్రకారం చైత్రశుద్ధ చవితినాడే వినాయక నక్షత్రం సూర్యాస్తమయం కాగానే తూర్పున లభించవలసింది. కానీ విఘ్నేశ్వర నక్షత్రాలు, సప్తఋషులును ధ్రువసమీపాన కానవస్తారు. ధ్రువునకును, ధ్రువుని చుట్టు అతిసమీపంలో ప్రదిక్షిణం చేయు లఘుఋక్షపు చుక్కలకును ఉదయాస్తమానాలు లేవు. ఆ నక్షత్రాలకు సప్తఋషులును, విఘ్నేశ్వరనక్షత్రములును ఎంతో దూరమందు లేవు. క్రాంతి వృత్త స్థలమగు అశ్విని, భరణి, కృత్తిక మొదలగు నక్షత్రాలవలె తూర్పున ఉషఃకాల ప్రథమ దర్శనం మొదలు సాయం సమయ ప్రథమదర్శనంనకు మధ్య ఈ విఘ్నేశ్వరనక్షత్రంలకు 6 నెలలు గడిచిపోనక్కర్లేదు; సప్తఋషులు మఘనక్షత్రంతోనే ఉదయమగుదురు. ఆ ప్రక్కనున్న విఘ్నేశ్వరుడు అంతకుముందే ఉదయమగును. కనుక మాఘశుద్ధ చతుర్థి నాటికే ప్రత్యక్షంగా విఘ్నేశ్వరుని సాయంకాలాన సూర్యాస్తమానం కాగానే చూడగలుగుదుం. ఈ కారణం చేతనే మన పంచాంగకర్తలు గతానుగతకంగా మాఘశుద్ధ చతుర్థినాడు గణేశపూజ విధించారు. కీ.శే. జ్యోతిశ్శాస్త్రపండితులు డి.స్వామికణ్ణుపిళ్ళై- దివాన్ బహదూర్ ఈ మాఘశుద్ధ చవుతి గణేశచతుర్థియని రాసారు.

**ఖగోళదృశ్యాలలో విఘ్నేశ్వరుని కథ :** ఖగోళంలో అశ్విని, భరణి, కృత్తిక నక్షత్రాలు మూడును నాగవీధి అనియు, రోహిణి, మృగశిర, ఆర్ద్రనక్షత్రాలు గజవీధి అనియు పురాణాలన్నియూ తెలుపుచున్నవి. కాబట్టి ఆర్ద్రనక్షత్రం రుద్రుడు-ఈశ్వరుడు. ఈశ్వరుడు గజవీధిలో అనగా గజునిలో ఇరుకుకొని ఉండవలసి వచ్చింది. పిమ్మట రాశీవిభాగం వచ్చింది. మొదటి మూడురాసులును మేషం, వృషభం, మిథునం. అందు మేషం అశ్వినింభరణిం కృత్తిక1/4; వృషభం కృత్తిక 3/4 ం రోహిణి ం మృగశిర 1/2. ఈ వృషభరాశియే నంది. ఈ వృషభం వచ్చి నందిని చంపింది. కాగా మృగరాశిలో సగం; ఆర్ద్రనక్షత్రం పూర్తిగాను, పునర్వసులో 3/4-అవి మిథునం లోనికి పోయినవి. గజవీధినుండి - అనగా గజనిలో నుండి ఆర్ద్రం వెలికితీసి, వృషభం ఆర్ద్రకు వాహనంను, ధ్వజాన్ని నై ఆర్ద్రను మిథునంలో చేర్చుటకు తోడ్పడింది. అంతకుముందు గజుని మూలముగా వేరైన పార్వతీపరమేశ్వర మిథునమిపుడేకం కాగల్గింది. గజచర్మ రూపాన్ని స్ఫురింపజేయు చిన్న చుక్కలు అనేకంగా ఆరుద్ర సమీపాన మీదుగా ఉన్నాయి. పార్వతీ పరమేశ్వరులకు ముద్దుబిడ్డడై, గజముఖుడై, పునర్వసుచుక్కలకు సమీపంలో సప్తఋషుల పక్కనే విఘ్నేశ్వరడున్నాడు. శివకేశవులందు భక్తిభావము గలవారికి విఘ్నేశ్వరుడు ప్రథమపూజ్యుడై ఖగోళములో సంబంధము కలుపుచున్నాడు. శివాలయాలలో నందులు (వృషభరాశి) సంజ్ఞములై ఉన్నాయి. శ్యమంతకోపాఖ్యానం మఘంపుబ్బంఉత్తర 1/4- సింహరాశి. సప్తఋషులు మఘనక్షత్రముతో ఉదహరింతురు. సప్తఋషులకు సంస్కృతంలో బృహదృక్షం, అనగా పెద్ద ఎలుగుబంటి అని పేరు. అదే ఈ కథలో జాంబవంతుడు.సప్తఋషులలో పడమటి చుక్కలు రెండును ఇటు మఘ, అంగా సింహంను, అటు ధ్రువుని చూపును. ధ్రువుడు చిన్న ఎలుగుబంటి అనే లఘుఋక్షంలోనివాడు. చిన్న ఎలుగుబంటే జాంబవంతుని కుమారుడు.శ్యమంతకమణి ఆకాశాన నుండి సింహరాశిని, సప్తర్షిమండలమును, లఘుఋక్షమును దాటి పడిన ఒక వజ్రమని ఊహించవచ్చును. విశిష్టమైన తేజస్సు చురుకు గలిగినదై నీచలోహాలను అపరిమితంగా బంగారము క్రింద మార్చగలిగిన శక్తి ఉందని ఊహించవచ్చు. లేక సూర్యునినే మణిక్రింద వర్ణించిరో? ఆమణికి రాశితోడను, సప్తర్షిమండలంతోను, లఘుఋక్షంతోను ఏదో సంబంధం కలిగి ఉన్నట్లు కనబడుతుంది. విఘ్నేశ్వరచవితినాడు సాధారణంగా హస్తనక్షత్రంతో చంద్రుడు కూడి ఉండును. అనగా ఆవేళ నక్షత్రం హస్త. హస్తి అనగా ఏనుగు తొండం గల జంతువు. విఘ్నేశ్వరునికి ఏనుగు తొండముంది. హస్త నక్షత్రానికి సవితృ అభిదేవత. సవితృ అనగా సూర్యుడని అర్థం. సత్రాజిత్తు సూర్యుని ఆరాధించి శ్యమంతకమణిని సంపాదించెనని పురాణాలు చెపుతున్నాయి. ఇక్కడ మరికొన్ని విషయాలు తెలియవలసి ఉన్నాయి. ఈ నక్షత్రాలకు శ్యమంతకోపాఖ్యానమునకు గల వివరాలు మరికొంత పరిశీలించవలసి ఉంది.

**ఇవీకూడా చూడండి :** వినాయక వ్రత కల్ప విధానం
వినాయక చవితి (సినిమా)
వినాయక జయంతి
వినాయకుడి దేవాలయాల జాబితా
వినాయకుడి 108 పేర్లు

**పదహారు కుడుముల నోము :** ఐశ్వర్యార్థం తెలుగు మహిళలు నోచే నోము పదహారు కుడుముల తద్ది లేదా నోము ఆంధ్రప్రదేశ్ లో మహిళలు ఆచరించే నోము. సాధారణంగా ఐశ్వర్యం కోసం ఈ కుడుముల నోము నోచుకుంటారు.

**విధానం :** ప్రతీ సంవత్సరం భాద్రపద శుద్ధ తదియ (తెల్లవారితే వినాయక చవితి) నాడు తలస్నానం చేసి, 256 కుడుములు తయారు చేసుకోవాలి. పదహారు కొత్త చేటలు తెచ్చి ఒక్కొక్క చేటలో పదహారు కుడుములు, పదహారు నల్లపూసలు, పదహారు రూపాయల దక్షిణ, రవిక ఉంచి, పదహారు మంది ముత్తైదువులకు వాయనమివ్వాలి. వీరికి దాహం తీర్చడం కూడా కొందరికి సంప్రదాయం ఉంది. నోము కథ ఒకానొకప్పుడు పార్వతీపరమేశ్వరులు ఒకసారి భూలోకంలో మానవుల కష్టనష్టాలు చూసి, తమ భక్తులను ఉద్ధరించేందుకు సంచారం కోసం కైలాసం నుంచి భువి మీదకు వచ్చారట. అలా సంచరిస్తుంటే అడవిలో ఒక రాచకన్య కనిపించింది. ఎంతో బాధను అనుభవిస్తున్న ఆ కన్యను అడిగారట. "పుత్రీ ఏమిటి నీ మోములో ఏదో చెప్పుకోలేని బాధను చూస్తున్నాము. ఏదైనా మాతో చెప్పవచ్చు. నీ కష్టాలు తీర్చే మార్గం అన్వేషిస్తాము" అని అన్నారట. వెంటనే ఆ రాచకన్య ఏడుస్తూ తన బాధను చెప్పింది. మా తల్లిదండ్రులను నా అనుకున్న వారంతా మోసం చేశారని, రాజ్యాన్ని చేజిక్కించుకోని, నిరాధారంగా శిక్షలు వేసి అడవుల దారి పట్టించారనీ" చెప్పుకున్న ఆ రాచకన్య దీనస్థితిని తెలుసుకున్నారు. అప్పుడు ఆ పార్వతీ పరమేశ్వరులు, వారికి చెందిన ఐశ్వర్యం, రాజ్యం వారికి తిరిగి రప్పించాలనుకుని, ఆ రాచకన్యకు భాద్రపద శుద్ధ తదియ రోజు వచ్చే ఈ హరితాళిక నోము అన్ని బాధలను తొలగిస్తూ సకల ఐశ్వర్యములను ప్రసాదించు వరదాయినీ అని చెప్పారట. అదే పదహారు కుడుముల తద్ది. ఆ నోము నోచుకుంటే కష్టాలు తొలగుతాయని చెప్పి అదృశ్యమయ్యారట. కొన్ని రోజులకు భాద్రపద మాసం రానే వచ్చింది. ఆ పార్వతీ పరమేశ్వరులు చెప్పింది చెప్పినట్లు ఆ రాచకన్య నోముకున్నది. నోచిన రాచకన్యకు, తల్లిదండ్రులకు ఆ కష్టాలు తొలగినాయి. శత్రురాజులే తమకు తామే వచ్చి తప్పులను మన్నించండి అని క్షమాపణలు కోరుకోని రాజ్యాన్ని తిరిగి వారి తల్లిదండ్రులకు అప్పగించారట. అలా క్రమంగా ఆ మహారాజ దంపతులు కూడా ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల ఇహమందు సుఖసంతోషాలను అనుభవించి పరమేశ్వరుణ్ణి చేరుకున్నారట. ఎవరైనా ఈ నోమును శ్రద్ధగా ప్రతి సంవత్సరం నోముకున్నా, ఈ కథను విన్నా వారికి కూడా శివానుగ్రహము కల్గుతుంది.

శ్రీ హరితాళికా గౌరీ వ్రతకథ సంపూర్ణం

## హార్ట్ ఎటాక్ వచ్చే 30 రోజుల ముందు ఈ సంకేతాలు, లక్షణాలు కనిపిస్తాయి జాగ్రత్త పడండి



ప్రస్తుత తరుణంలో చాలా మంది గుండె పోటుతో మరణిస్తున్నారు. ఒకప్పుడు కేవలం వయస్సు పైబడిన వారు మాత్రమే గుండె పోటు బారిన పడేవారు. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్‌తో ఉన్నట్లుండి కుప్పకూలి చనిపోతున్నారు. ఇవి జరగడానికి ముందే వచ్చే సంకేతాలను చాలా మంది గమనించడం లేదు. దీంతో అనర్థం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో యుక్త వయస్సులో ఉన్నవారు ఇలా చనిపోవడం అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. అయితే హార్ట్ ఎటాక్ లేదా కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందే మన శరీరం మనకు కొన్ని సూచనలను, సంకేతాలను ఇస్తుంది. వాటిని గుర్తించడం ద్వారా ఎలాంటి అనర్థం జరగకుండా మనం ముందుగానే పసిగట్టి చికిత్స తీసుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు.

**కళ్ల కింద వాపులు..**

హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కొందరిలో పలు లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా నిద్రలేమి సమస్య ఉంటుంది. అసలు ఏమాత్రం నిద్ర పట్టదు. దీంతో కళ్లు వాపులకు గురవుతాయి. గుండె నుంచి రక్తం సరఫరా సరిగ్గా జరగకపోతే ఇలా జరుగుతుంది. అయితే కేవలం నిద్రలేమి సమస్యనే అయితే సరిగ్గా నిద్రపోతే ఈ లక్షణం నుంచి బయట పడవచ్చు. అలా చేసినా కూడా ఈ లక్షణం మాత్రం అలాగే ఉంటే అప్పుడు దాన్ని గుండె జబ్బుగా అనుమానించాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. అలాగే హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కళ్ల కింద బిళ్లలాగా వస్తాయి. వాటిల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోయి అలా బిళ్లల మాదిరిగా కనిపిస్తాయి. ఇలా ఉంటే చాలా డేంజర్. వీరికి అతి త్వరలోనే హార్ట్ ఎటాక్ వస్తుందని గుర్తించాలి. వెంటనే చికిత్స తీసుకోవాలి.

**ఛాతిపై బరువు పెట్టినట్లు..**

రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం వల్ల కళ్లు వాపులకు గురై నొప్పులుగా ఉంటాయి. అసలు ఏం చేసినా ఈ నొప్పి తగ్గదు. ఈ నొప్పి అంతకంతకూ పెరిగిపోతుంటే వెంటనే హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. అదేవిధంగా కొందరికి కంటి చూపు కూడా పోయే ప్రమాదం ఉంటుంది. ఇలా గనక జరిగితే దాన్ని కచ్చితంగా గుండె సమస్యగా అనుమానించాలి. ఇక హార్ట్ ఎటాక్ వచ్చే ముందు ఛాతిలో బరువుగా ఉంటుంది. ఛాతిపై పెద్ద బరువు పెట్టినట్లు అనిపిస్తుంది. శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. అలాగే అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా మారుతుంది. ముఖ్యంగా మెట్లు ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు ఈ విధంగా అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కచ్చితంగా హార్ట్ ఎటాక్‌కు సంబంధించినవే. కనుక ఇవి కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు.

**ఎడమ వైపు నొప్పి ఉంటే..**

చాలా మందికి గ్యాస్ నొప్పికి, ఛాతిలో వచ్చే గుండె నొప్పికి తేడా తెలియదు. గ్యాస్ నొప్పి వచ్చి పోతూ ఉంటుంది. కానీ గుండె నొప్పి వస్తే అసలు తట్టుకోలేరు. సూదులతో పొడిచినట్లు వస్తుంది. అలాగే ఆ నొప్పి ఎడమ దవడ నుంచి ఎడమ భుజం మీదుగా ఎడమ చేయి కిందకు వ్యాప్తి చెందుతుంది. ఇలా గనక జరిగితే కచ్చితంగా దాన్ని గుండె పోటుగా భావించాలి. లేదంటే గుండె పోటు రాబోతుందని అర్థం చేసుకోవాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఇలా కొన్ని రకాల సూచనలు హార్ట్ ఎటాక్ కు ముందు లేదా హార్ట్ ఎటాక్ వచ్చేందుకు కొన్ని రోజుల ముందుగానే కనిపిస్తాయి. వీటిని జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రాణాంతకం కాకుండా అడ్డుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు.

## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా అయితే మీ లివర్ ప్రమాదంలో పడిందని అర్థం



మన శరీరంలో అంతర్గతంగా ఉండే అవయవాల్లో లివర్ కూడా ఒకటి. ఇది సుమారుగా 800కు పైగా జీవక్రియలను నిర్వహిస్తుందని వైద్యులు చెబుతున్నారు. మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేస్తుంది. మనకు శక్తి అందేలా చూస్తుంది. శరీంలోని కొవ్వును కరిగిస్తుంది. వ్యర్థాలను బయటకు పంపుతుంది. అయితే ప్రస్తుతం చాలా మంది లివర్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. చిన్న వయస్సులో ఉన్నవారికి కూడా ఫ్యాటీ లివర్ సమస్య వస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే లివర్‌లో కొవ్వు చేరినా, ఇతర కారణాల వల్ల లివర్ డ్యామేజ్ అయినా మన శరీరం మనకు పలు సూచనలను తెలియజేస్తుంది. ఆ లక్షణాలను బట్టి మన లివర్ పాడైందని అర్థం చేసుకోవాలి. ఇక లివర్ డ్యామేజ్ అయినప్పుడు మన శరీరం ఎలాంటి సంకేతాలను చూపిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**పాదాల వాపులు..**

లివర్ పనితీరు సరిగ్గా లేనప్పుడు శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతుంటాయి. ముఖ్యంగా అవయవాల్లో నీరు చేరుతుంది. దీంతో శరీరం వాపులకు లోనవుతుంది. కాళ్లలో, పాదాల్లో వాపులు వస్తాయి. మడమల దగ్గర వాపులు కనిపిస్తాయి. వేలితో నొక్కితే చర్మం లోపలికి పోతుంది. ఈ లక్షణం గనక కనిపిస్తుందంటే లివర్ పాడైందని అర్థం చేసుకోవాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. అలాగే లివర్ డ్యామేజ్ అయిన వారికి పచ్చ కామెర్లు వస్తాయి. దీంతో చర్మం, కళ్లు పసుపు రంగులోకి మారుతాయి. అయితే కామెర్లు వచ్చినంత మాత్రాన లివర్ డ్యామేజ్ అయిందని కాదు. కానీ కామెర్లు కనిపిస్తే మాత్రం అజాగ్రత్త చేయకూడదు. అది లివర్ డ్యామేజ్‌కు సూచన కూడా అయి ఉండవచ్చు. కనుక ఈ లక్షణం కనిపించినా కూడా అనుమానించాల్సిందే.

**చర్మం కాంతిలో మార్పు..**

లివర్ డ్యామేజ్ అయినప్పుడు లేదా లివర్‌లో కొవ్వు పేరుకుపోయినప్పుడు చర్మం మెరిసినట్లు కనిపిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను లివర్ బయటకు పంపలేదు. అందువల్ల చర్మం అలా కనిపిస్తుంది. ఈ లక్షణం కనిపిస్తున్నా కూడా జాగ్రత్త పడండి. అదేవిధంగా లివర్ డ్యామేజ్ అయితే కాళ్లలో రక్తనాళాలు సాలె పురుగుల మాదిరిగా బయటకు కనిపిస్తాయి. ఇక శరీరంలో ఏ భాగంలో అయినా సరే సులభంగా గాయాలు అవుతున్నా, తరచూ దురద వచ్చి దద్దుర్లు కనిపిస్తున్నా లివర్ డ్యామేజ్ అయిందని అర్థం చేసుకోవాలి. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నవారిలో సైతం ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయి.

**గోళ్ల రంగు..**

లివర్‌లో ఏదైనా సమస్య ఉంటే గోళ్లు కూడా రంగు మారుతాయి. గోళ్ల మీద తెలుపు రంగు మచ్చలను గమనించవచ్చు. లేదా గోళ్లు పసుపు రంగులోకి మారిపోతాయి. అలాగే నడుస్తున్నప్పుడు కాళ్లలో అసౌకర్యంగా ఉంటుంది. సరిగ్గా నడవలేకపోతుంటారు. ఈ లక్షణాలు ఎవరిలో అయినా ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. లివర్‌కు సంబంధించిన అన్ని పరీక్షలను చేయించుకోవాలి. దీంతో లివర్ సరిగ్గా పనిచేస్తుంది లేనిదీ తేలిపోతుంది. ఫలితంగా ఏదైనా సమస్య ఉంటే వెంటనే చికిత్స తీసుకోవచ్చు. దీని వల్ల లివర్ పూర్తిగా దెబ్బతినకుండా ఉంటుంది. ప్రాణాంతకం కాకుండా ముందుగానే మనల్ని మనం రక్షించుకోవచ్చు.

# ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన







**మేడ్చల్ మల్కాజిగిరి, సెప్టెంబర్ 13,:** ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం అధికంగా ఉన్న వాళ్లని, ఆర్యవైశ్యుల్లో చాలా మంది పేదలున్నప్పటికీ.. ఆత్మగౌరవం కోసం పేదలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఇష్ట పడరని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ భగయత్ లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి టీజీ వెంకటేష్,ఎంఎల్ ఏ లు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, బండారి లక్ష్మారెడ్డి,ప్రకాష్ గౌడ్,మల్ రెడ్డి రంగా రెడ్డి, నవీన్ యాదవ్,ఎంఎల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, మాజీ ఎంపీ మధు యాష్కీ,ఆర్యవైశ్య ప్రముఖులు హాజరైనారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కష్టాలు, బాధలు ఉన్నా సమాజంలో గౌరవం కోసం జీవించేవాళ్లు ఆర్య వైశు ్యలని, నేను ఎప్పుడూ ఆర్యవైశ్యుల శ్రేయోభిలాషి నేనని అన్నారు. గ్రామంలో ఎంత పేదవాడు పోయినా కనీసం తినడానికి అప్పు ఇచ్చే వాళ్లు ఆర్యవైశ్య సోదరుల నీ

గ్రామంలో ఏ శుభకార్యం ఉన్నా మొదట గుర్తుకు వచ్చేది ఆర్యవైశ్య సోదరులే అని తెలిపారు.

ప్రపంచంలో ఉన్నవి రెండే వృత్తులు.. అవి వ్యవసాయం, వ్యాపారం.

మాజీ ముఖ్యమంత్రులు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వైఎస్‌లు గల్లాపెట్టె నిర్వహణ బాధ్యతను ఆర్యవైశ్యులకే ఇచ్చారని గుర్తు చేసుకున్నారు.

జూన్ 2, 2014న తెలంగాణ ఏర్పాటు అయిన నాడు 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఏర్పడిందంటే కారణం ఆనాటి ఆర్థిక మంత్రి రోశయ్యని అన్నారు.

శాసనమండలిలో దూకుడుగా నేను మాట్లాడితే రోశయ్య నన్ను పిలిచి ఆవేశం తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే పైకి వస్తామని ఆశీర్వదించారు.

నన్ను ముందు గుర్తించింది రోశయ్య.

రోశయ్య విమర్శించే వారు కాదు, తిట్టే వారు కాదు. రోశయ్య చురకలు వేసేవారు అన్నారు.

రాష్ట్రం విడిపోయినా రోశయ్య గౌరవాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో హైదరాబాద్ నడిబొడ్డున ఆయన విగ్రహం ఏర్పాటు చేశామన్నారు.

రోశయ్య విగ్రహం ఏర్పాటు పైన కొంతమంది విమర్శలు చేశారు.

నాలుగు దశాబ్దాల క్రితమే నేను హైదరాబాద్‌కు వచ్చాను.. మంచైనా, చెడైనా నాది ఇక హైదరాబాద్ అని రోశయ్య తెలిపారని, ఆయన మాటలను గౌరవించి విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామన్నారు.

ఆర్యవైశ్యులను వివిధ ప్రాంతాల్లో రకరకాల పేర్లతో పిలుస్తారు.

ప్రపంచ స్థాయి నాయకుడు ఒకే ఒక్కరు మహాత్మా గాంధీ.

ప్రపంచంలో ఏ దేశం పోయినా మహాత్మా గాంధీ గొప్పతనం తెలియని వారు ఉండరు,

భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదిగిన ఆర్యవైశ్య బిడ్డ మహాత్మా గాంధీ అని వివరించారు.

ప్రపంచస్థాయి నేతగా గుర్తింపు తెచ్చుకున్న మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గర్వ కారణం అన్నారు.

అనేక మంది ఆర్యవైశ్య ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారు.

పొట్టి శ్రీరాములు పోరాటం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది.

దేశ సమగ్రత కోసం మహాత్మాగాంధీ ప్రాణాలు ఇస్తే, పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించారన్నారు.

ఆర్యవైశ్యులకు రావాల్సిన గుర్తింపు రాలేదని,

ఆర్యవైశ్యుల పట్ల మా ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు.

పేదల ఆర్యవైశ్య బిడ్డలకు ఆత్మగౌరవ భవనం సంపూర్ణంగా ఉపయోగ పడాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణం కోసం సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు.

ఆర్యవైశ్యులందరూ కలిసి ఉంటేనే మీకు బలం.. సమైక్యంగా ఒక్కతాటిపై నడిస్తే అందరూ గౌరవిస్తారని స్పష్టం చేశారు.

ఆర్యవైశ్యులకు ఒక కార్పొరేషన్ పదవి ఇచ్చాం,

కొడంగల్‌లో ఒక మున్సిపాలిటీలో ఆర్యవైశ్య కులానికి చైర్మన్ పదవి ఇచ్చామని గుర్తు చేశారు.

రాజకీయాల్లో మీ వాటా మీరు తీసుకోవాలి.. కలిసి కట్టుగా ఉన్నప్పుడు ఇది సాధ్యమవుతుందన్నారు.

# రాజనీతితో పాటు సుభాషితం



'దానేన పాణిర్నతు కంకణేన/స్నానేన శు
ద్ధిర్నతు చందనేన/
మానేన తృప్తిర్నతు భోజనేన/జ్ఞానేన
ముక్తిర్నతు మండనేన'
దానం చేయడంతోనే చేతులు శోభిల్లుతాయి
కానీ, కంకణాలు ధరించడం వలన కాదు.
స్నానం వలననే దేహశుద్ధి అవుతుంది కానీ,
చందన లేపం వల్ల కాదు.
ఇచ్చే గౌరవంతోనే తృప్తి కలుగుతుంది కానీ,
భోజనం పెట్టడం వల్ల కాదు.
జ్ఞానం వల్ల ముక్తి లభిస్తుంది కానీ
తిలకాదులు ధరించడం వల్ల కాదు.
ఇది 'చాణక్య నీతిశాస్త్రమ్'లోని అధ్యాయం

**17లోనున్న 12వ శ్లోకం.**

చాణక్యుడి (క్రీ.పూ.350–275) అసలు పేరు విష్ణుగుప్తుడు. మగధ సామ్రాజ్యంలో జన్మించినాడు. ఇతడు చాణక్యుడూ, కౌటిల్యుడూ అనే పేర్లతోనే సుప్రసిద్ధుడు. చాణక్యుడు భారతీయతత్వవేత్తగా, రాజనీతిజ్ఞుడిగా అగ్రగణ్యుడు. క్రీ.పూ.343–321ల మధ్య మగధరాజ్యాన్ని ఏలిన ఎనిమిది మంది రాజుల నందవంశ ప్రజాకంటక నిరంకుశ ప్రభుత్వాన్ని కూల్చేసి, యువకుడైన చంద్రగుప్త మౌర్యుడికి రాజగురువై శిక్షణ ఇచ్చి ఆతడిని మగధరాజ్య సింహాసనంపై రాజుగా అధిష్ఠింపజేసిన రాజకీయ మేధావి ఈ చాణక్యుడు. తన శిష్యుడు చంద్రగుప్తుడిని రాజుగా తీర్చిదిద్దడానికి ఆరు వేల శ్లోకాలు గల రాజకీయ 'అర్థశాస్త్రమ్'ను రచించి ఒక సామాన్యుడిని (చంద్రగుప్తుడిని) రాజుగా తయారుచేసిన దిట్ట (కింగ్ మేకర్)గా పేరుగాంచినవాడు ఈ చాణక్యుడు. తన రాజకీయ 'అర్థశాస్త్రమ్'లో ప్రపంచ ప్రఖ్యాతుడై మేధావులతో 'ప్లాటో', 'అరిస్టాటిల్', 'నికోలో మాకియ వెల్లి'లతోనూ పోల్చబడినాడు. అర్థశాస్త్రమే కాకుడా నీతిశాస్త్రమ్ కూడా రాసినట్లు చాలామందికి తెలియదు. నానా శాస్త్రాలను కూలంకషంగా అధ్యయనం చేసిన చాణక్యుడు– 'ప్రణమ్య శిరసా విష్ణుం త్రైలోక్యాధిపతిం ప్రభుం/ నానా శాస్త్రోద్ధృతం వక్ష్యే రాజనీతి సముచ్ఛయం' త్రిలోకాధిపతి, సర్వ వ్యాపకుడు, ప్రభువైన విష్ణువుకు ప్రణమిల్లుతూ నానాశాస్త్రాల నుంచి తీసుకున్న రాజనీతి, నీతి శ్లోకాలను సంకలనం చేసి చెప్తున్నాను– అంటూ 'చాణక్య నీతిశాస్త్రమ్'ను వెలువరించాడు. ఇది 'చాణక్య నీతి దర్పణం'గా కూడా పిలవబడుతోంది. ఈ గ్రంథంలో మొత్తం 17 అధ్యాయాలూ, 332 శ్లోకాలూ ఉన్నాయి. ఇందులో రాజనీతి శ్లోకాలు, సమాజహితం కోసం చెప్పిన శ్లోకాలూ ఉన్నాయి. వీటిలోని నీతులు చాలావరకూ సార్వకాలికాలైనా కొన్ని మాత్రం ఆ నాటి సమాజం వరకే పరిమితం. మానవుడు దీనిని యథాశాస్త్రంగా చదివితే ధర్మోపదేశ కార్యాకార్యాలు, మంచిచెడ్డలు అవగాహన చేసుకోగలడని వక్కాణించినాడు. దేనితో సర్వజ్ఞత్వం సిద్ధిస్తుందో అటువంటి నీతిని లోకహితం కోసం చెప్తున్నానన్నాడు.

**'దుష్టాభార్యా, శఠం మిత్రం'**

(అ. 1, శ్లో.5) అనే శ్లోకంలో మాటవినని భార్యా కుత్సితుడైన మిత్రుడు, ఎదురు మాట్లాడే సేవకుడు, విష సర్పం ఉన్న ఇంట్లో నివసించడం మృత్యువే అనడంలో సందేహం లేదంటాడు. ఏ ప్రాంతంలో ఆదరాభిమానాలు దొరక వో, ఏ వృత్తీ దొరకదో, బంధువులుండరో, విద్యాభ్యాసానికీ అవకాశం ఉండదో, ఆ ప్రాంతం నివాసయోగ్యం కాదనీ, వదిలిపెట్టాలని అంటాడు. (అ.1, శ్లో.8) ప్రతి పర్వతంలో మాణిక్యాలు దొరకవు. ప్రతి ఏనుగు కుంభస్థలంలో ముత్యాలూ ఉండవు. అన్ని చోట్లా సజ్జనులూ ఉండరని వివరిస్తాడు. (అ.2, శ్లో.9) అతి సౌందర్యవతి కావడం వల్ల సీత, అతి గర్వంతో రావణుడు, అతి దానంతో బలి చక్రవర్తి బంధితులైనారు. కనుక 'అతి సర్వత్ర వర్జయేత్' అంటూ, అతిని వదిలి పెట్టాలని చెప్తాడు. (అ.3, శ్లో.12) ధర్మం ధనంతో రక్షింపబడుతుంది, విద్య ధ్యానంతో రక్షింపబడుతుంది, మృదు స్వభావంతో రాజు రక్షింపబడుతాడు. ఇల్లు మంచి పనులతో రక్షింపబడుతుంది. అనే చెప్తాడు. (అ.5, శ్లో.9). దేశంలో చేయబడిన పాపాన్ని రాజు, రాజు చేసిన పాపాన్ని పురోహితుడు, భార్య చేసిన పాపాన్ని భర్త, శిష్యుడు చేసిన పాపాన్ని గురువు అనుభవిస్తారని వివరిస్తాడు. (అ.6, శ్లో.9) చెడు రాజ్యం ఉండటం కంటే రాజ్యం లేకపోవడం మేలు, చెడు స్నేహితుడు ఉండటం కంటే స్నేహితులు లేకపోవడం మేలు, చెడ్డ శిష్యులు ఉండటం కంటే శిష్యుడు లేకపోవడమే మేలు, చెడ్డ భార్య ఉండటం కంటే అసలు భార్య లేకపోవడమే మేలు అని చెప్పేస్తాడు. (అ.6, శ్లో.13) విప్రులు భోజనం చేసి, నెమళ్లు మేఘ గర్జన వినీ, సజ్జనులు ఇతరుల సంపదలను చూసి, పాపాత్ములు ఇతరుల కష్టాలు చూసి సంతోషిస్తుంటారు అంటూ ఇందులో లోకరీతిని విశదపరుస్తాడు. (అ.7,శ్లో.9) దేవుడు కొయ్యలోనో, రాతిలోనో, మట్టిలోనో ఉండడు. మన భావమునందే ఉంటాడు. దైవస్థితికి భావమే కారణం అని కటువైన నిజం చెప్తాడు. (అ.8, శ్లో.11) సంసార విష వృక్షానికి అమృతంతో సమానమైన రెండే ఫలాలు. ఒకటి సుభాషిత మాధుర్యాన్ని రుచి చూడటం, రెండు సజ్జన సాంగత్యం కలిగి ఉండటం అంటాడు. (అ.16, శ్లో.18) పంచ తంత్రానికి మూలమైన 'తంత్రాఖ్యాయిక (క్రీ.శ.300)లో చెప్పినట్టుగా రాజ గురువు, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడూ, వాచస్పతి, శుక్రుడూ, పరాశరాది ఋషుల సరసన స్మరించబడిన చాణక్యుని నీతిశాస్త్రమ్‌లో రాజనీతిని గురించీ, సమాజ సంస్కరణ గురించి చెప్పే ప్రతి శ్లోకం, నీతిబోధక సుభాషిత యుతం ప్రతివారికీ పఠనీయం.

# సస్పెన్స్ మాస్టర్ సర్వస్వం




హిచ్‌కాక్ అంటే సినిమాకు నడకలు నేర్పిన దిగ్దర్శకుడు. సస్పెన్స్‌కు మారుపేరు. ఓ బ్రాండ్, ఓ ప్రపంచం. ఆయన తీసిన ఒక్కో సినిమా గురించి ఎంతైనా మాట్లాడుకోవచ్చు. ఎందరో దర్శకులకు ఆరాధ్యుడు. ఆయనను అనుసరించి ఎన్నో భాషల్లో, ఎన్నెన్నో సినిమాలు వచ్చాయి. సస్పెన్స్ సినిమాలకు హిచ్‌కాక్ గీటురాయి. మచ్చుకు 'సైకో', 'బర్డ్ ఆయన పేరు మీదే 'హిచ్‌కాక్ ప్రెజెంట్స్' అనే టీవీ షో సుదీర్ఘకాలం నడిచింది. అంతేకాకుండా 'హిచ్‌కాక్స్ మిస్టరీ మ్యాగజైన్' పేరిట ఓ పత్రిక కూడా వచ్చిం ది. చివరికి ఆయన జీవితం మీదే ఆంథోనీ హాప్కిన్స్ ప్రధాన పాత్రధారిగా 'హిచ్‌కాక్' అనే టైటిల్‌తోనే సినిమా వచ్చింది. అలాం టి దర్శక దిగ్గజం గురించి 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' అనే పుస్తకాన్ని తెచ్చిన పులగం చిన్నారాయణ, రవి పాడి చేసింది సాహసం అంటే చిన్నమాట అవుతుంది. నిజానికిది బయోగ్రఫీయో లేదా ఫిల్మోగ్రఫీ యో కాదు. హిచ్‌కాక్ సర్వస్వం ఇది. సిం గీతం శ్రీనివాసరావు వంటి దర్శకులు, వీఏకే రంగారావు వంటి పేరొందిన విమర్శకులు, రచయితలు, పాత్రికేయులు రాసిన వ్యాసాలు ఇందులో ఉన్నాయి. అందరూ అభిమానంగా, అపురూపంగానే రాశారు. అంతమంది రచనలను పోగు చేసి, అందంగా గుదిగుచ్చి అం దించారు సంపాదక ద్వయం. సినిమాల చుట్టూ అల్లుకున్న విశేషాలకైతే లెక్కేలేదు. వీటిని సినీ పరిభాషలో ట్రివియా అంటారు. బాపురే అనిపించే స్థాయిలో ఉన్నదీ పుస్తకంలోని సేకరణ. దీన్ని హడావుడిగా చదివి పక్కనపడేయొచ్చు. తాపీగా పూర్తి చేయవచ్చు. లేదా రిఫరెన్స్ గ్రంథంలా వాడుకోవచ్చు. హిచ్‌కాక్ తొలినాళ్లలో తీసిన సైలెంట్ మూవీస్‌తో సహా దేన్నీ వదిలిపెట్టకుండా సర్వ సమగ్రంగా తేవడానికి జరిపిన ప్రయత్నాన్ని అభినందించకుండా ఉండలేం. సినీ పబ్లిసిటీ ఆర్టిస్టుగా సుప్రసిద్ధుడైన ఈశ్వర్ రూపొందించిన అందమైన ముఖచిత్రం తో వెలువడిన 500 పైచిలుకు పేజీల ఈ ఉద్గ్రంథం తెలుగు సినీ సాహిత్యానికి ఓ కొత్త ఒరవడి దిద్దిందని చెప్పవచ్చు. హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, ఆయ న తొలి సినిమా వందేళ్లు పూర్తిచేసు కున్న సమయంలో ఈ పుస్తకం రావడం విశేషం.

Ho no:LIG-32,, Ph No:- 9247842354, 9059207979,near water tank, Bharat Nagar colony, moos-apet, Hyderabad, pin code 500018.